17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 15 డిసెంబర్ 2023 పేజీలు : 8

## పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి కోరారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలో భూపాల్ రెడ్డి స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## కరాచీ బేకరీ గోడౌన్‌లో
# పేలిన సిలిండర్..

- 15 మందికి గాయాలు,ఆరుగురి పరిస్థితి విషమం
- కరాచీ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.! ఘటనపై పట్టించుకోని యాజమాన్యం..





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 14):

నగర శివారు రాజేంద్రనగర్ లోని కరాచీ బేకరీ వంట శాలలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో 15 మందికి గాయాలయ్యాయి.వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను తొలుత శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని నగరంలోని డీఆర్‌డీవో అపోలో ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులు , బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన విజయరాం, నాని అనే ఇద్దరు వ్యక్తులు రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ పారిశ్రామిక వాడలో కరాచీ బేకరీ గోడౌన్ నడిపిస్తున్నారు. మిగతా 2లో

# డబుల్ ఇళ్లకు అన్ని రకాల వసతులు

- సౌకర్యాలు కల్పించాలి
- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- డబుల్ బెడ్రూం ఇళ్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14):

జిల్లా వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ళకు సంబంధించి పెండింగులో ఉన్న వసతులు,సౌకర్యాలు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లాలో డబుల్ బెడ్రూం ఇళ్ళపై ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాసమూర్తి, పం చాయతీరాజ్ ఈఈ సుమేధా, మల్కాజిగిరి, కీసర ఆర్డీవోలు శ్యామ్ ప్రకాశ్, రాజేశ్ కుమార్, గ్రేటర్ హైద రాబాద్ (జీహెచ్ ఎమ్సి), సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ గౌతమ్ అధికారుల నుంచి జిల్లాలోని డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలో డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్రూం ఇల్లు పూర్తయ్యాయి... ? ఎన్ని ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేశారు..? ఇంకా ఎన్ని ఇళ్ళు ఏఏ దశలో పెండింగ్ పనులు ఉన్నాయి..? ఫినిషింగ్ (పూర్తయ్యే స్థాయిలో) ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా నియోజకవర్గాల అధికారులను అడిగి తెలుసుకొన్నారు. మిగతా 3లో

# ముప్పు తిప్పల ఆధార్

-నవీకరణ కోసం బారులు తీరుతున్న ప్రజలు -రోజుల తరబడి, గంటల కొద్ది నిరీక్షణ






కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 14): ఆధార్... అన్నింటికీ ఇదే ఆధారం. ప్రభుత్వ పథకం కావాలన్నా, పాఠ శాలలు, కళాశాలలు, ఉద్యోగాల్లో చేరాలన్నా కూడా ఆధార్ వివరాలు అడుగుతున్నారు. కానీ ఇందులో ఏ చిన్న మార్పు చేయాలన్నా రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. చిరునామా, మొబైల్ నెంబరు, వేలి ముద్రలు ఇలా అన్నింటికీ ఎదురు చూపులు తప్పట్లేదు. ప్రభుత్వ కార్యాల యాల్లోనే ఆధార్ కేంద్రాలు పని చేయాలనే యూఐడీఏఐ నిర్ణయంతో కొడంగల్ నియోజకవర్గంలో పలు చోట్ల మీ సేవ కేంద్రాల్లో సేవలు నిలిచిపోయాయి. మిగతా 3లో

## బీజేపీ పోరాటాల వల్లనే
# ఫార్మా సిటీ రద్దయింది

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం - బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి..



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : రంగారెడ్డి జిల్లాలోనీ యాచారం, కందుకూరు, కడ్తాల మండలాల్లో ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విషం చిమ్మె ఫార్మాసిటీ ఏర్పాటుకు పూనుకున్నది. బలవంతంగా 19 వేల ఎకరాల భూమిని తీసుకోవడం జరిగింది. సుందరమైన ఈ ప్రదేశంలో విషపు రితమైన ఫార్మసీటి వద్దని మొట్టమొదట 2015 సంవత్సరంలో బీజేపీ జిల్లా శాఖ పోరాటం చేసిందనే విషయాన్ని తాజాగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి గుర్తు చేశారు. మిగతా 2లో

# పేదోడికి ఒక న్యాయం బడాబాబులకు ఒక న్యాయం..



- -అంతా మా ఇష్టం అంటున్న రెవెన్యూ అధికారులు
- - ఆక్రమణల చెరలో ప్రభుత్వ భూములు
- - కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం
- - కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు
- - అక్రమాలకు అధికారుల అండదండలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా గండిపేట్ మండల రెవెన్యూ అధికారుల తీరు త యారైంది. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలంలో పేదోడికి ఒక న్యాయం బడా బాబులకు ఒక న్యాయం అన్నట్లుగా గండిపేట్ మండల రెవెన్యూ అధికారులపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే అధికారులలో మాత్రం చలనం లేకపోవడంపై స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడాబాబులు దర్జాగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తుంటే వారికి అండగా నిలిచి కబ్జాలకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దిక్కులేని పేదవాడు అదే ప్రభుత్వ స్థలంలో చిన్న నిర్మాణం చేపడితే రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద వచ్చి కూల్చివేతలు చేపడుతున్నారు. బీజేఎంపీ పరిధిలోని గంధంగూడ సర్వే నెంబర్ 62 లో 60 గజాల స్థలాల్లో చేపట్టిన నిర్మాణాలను బుధవారం గండిపేట్ మండల రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల సమయంలో ఆ నిర్మాణాలు చేపట్టిన వారికి రెవెన్యూ అధికారులు వాగ్వాదం చోటుచేసుకుంది. తాము నిర్మాణాలు చేపట్టి నిర్మాణాలు కూల్చివేసే అధికారులు ఇదే గంధంగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 43, 86, 51 గిద్దకుంట కొత్త చెరువు, వెంకన్నకుంట, బైరాగిగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 15/3, 75 హైదర్‌షాకోట్‌లోని ఎర్రకుంట సర్వే నెంబర్ 21 లోని 6 ఎకరాల 20 గుంటలు చిలకలోని గుట్టలోని సర్వే నెంబర్ 6,7 లోని సుమారు 15 ఎకరాల ఇలా ఈ మూడు గ్రామాల్లో 100 ఎకరాలకు పై చిలుకు ప్రభుత్వ స్థలం ఉండేది కాని నేడు ఆ స్థలం అంత అన్యాక్రాంతం అయిపోయింది. ఇన్ని ఎకరాల బడాబాబులు కబ్జా చేస్తున్నా చూస్తూ ఊరుకుంటున్న అధికారులు గంధంగూడలోని సర్వే నెంబర్ 62 లో ఒక ఐదారు ఎకరాల్లో పేదవాడు 60 గజాల నిర్మాణాలు చేపడితే వాటిపైన మాత్రం ఉక్కుపాదం మోపడం పట్ల ఇది ఎక్కడి న్యాయమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభు/త్వ స్థలాలు కాపాడాలనుకుంటే మొదట బడాబాబులు ఆక్రమించుకున్న వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కాపాడి తమ వద్దకు రావాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతా మా ఇష్టం అంటూ రెవెన్యూ అధికారులు పేదోడు నిర్మించుకుంటున్న నిర్మాణాలపై అధికారుల జులూం ఎంత వరకు న్యాయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ ఉన్నత అధికారులు స్పందించి కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే 60 గజాల ప్రాంత వాసులం ముఖ్యమంత్రిని కలిసి అధికారులపై ఫిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరించారు.

# ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుపై స్పష్టతేది..!

-9 రెవెన్యూ గ్రామాలతో కొత్త మండల ఏర్పాటుకు ఈ యేడాది జూన్ 28న గెజిట్ విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం

-ప్రజల నుండి అభ్యంతరాల స్వీకరణ సైతం పూర్తయి నెలలు గడుస్తున్నా.. అతిగతిలేని వైనం

-ఇంతకీ ఇర్విన్ కొత్త మండల ఏర్పాటు ఉంటుందా ఉండదా అన్న అనుమానంలో స్థానికులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): మాడ్గుల మండలంలోని 9 రెవెన్యూ గ్రామాలతో కలిపి ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేసేందుకు ఈయేడాది జూన్ 28న అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. కాగా కొత్త మండల ఏర్పాటులో ఆయా గ్రామాల ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించేందుకు 15 రోజుల గడువు ఇవ్వగా మండల పరిధిలోని అన్నెబోయిన్‌పల్లి, ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, పల్గుతాండ, అందుగుల తదితర గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను కొత్త మండలంలో చేర్చవద్దంటూ జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు మొదలు అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కు సైతం వినతిపత్రాలు అందజేశారు. కాగా కొత్త మండల ఏర్పాటుపై ప్రభుత్వం అభ్యంతరాల స్వీకరణకు ఇచ్చిన గడువు ముగిసి నెలలు గడుస్తున్నప్పటికి కొత్త మండల ఏర్పాటుపై అధికారులు ఎలాంటి ప్రకటన, కసరత్తును చేపట్టకపోవడంతో స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవలే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేస్తారా లేక మరోమారు




ప్రజాభిప్రాయసేకరణకు శ్రీకారం చుట్టారా అన్న అనుమానం స్థానికుల్లో నెలకొంది. ఏది ఏమైనా ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుపై జిల్లా ఉన్నతాధికారులు స్పష్టతనిచ్చి స్థానికంగా ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇర్విన్ పరిసర గ్రామాలు, తాండాల ప్రజలు కోరుతున్నారు.

# విజయ గణపతి దేవాలయం నూతన కార్యవర్గం ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : దైవ చింతనను అలవర్చుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని విజయ గణపతి దేవాలయ నూతన చైర్మెన్ టి.శ్రీధర్, వైస్ చైర్మెన్ ఎస్. పెంటారెడ్డిలు అన్నారు. బండ్లగూడ జాగీర్ జాగీర్ మున్సిపల్‌కార్పోరేషన్ హైదర్‌షాకోట్‌లోని శ్రీ విజయ గణపతి దేవాలయ నూతన కార్యవర్గాన్ని గురువారం దేవాలయం ఆవరణలో ఎన్నుకున్నారు. చైర్మెన్‌గా టి.శ్రీధర్, వైస్ చైర్మెన్‌గా ఎస్.పెంటారెడ్డి,జనరల్ సెక్రటరీగా వి.వరప్రసాద్, జాయింట్ సెక్రటరీగా ఆవుల రవికుమార్, కోశాధికారిగా బీ. నారా యణ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.లక్ష్మీనారాయణ, జి.భాగ్యమ్మ, సలహదారులుగా ఎం.రామచంద్రయ్య తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాసన సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా వచ్చే జనవరి 01వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువతీ, యువకులందరు ఓటర్లుగా నమోదయ్యేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించి, జనవరి 06వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆ తరువాత కూడా ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించి జనవరి 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను 2024 ఫిబ్రవరి 2వ తేదీ వరకు పరిశీలన పూర్తి చేసి, ఫిబ్రవరి 08న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించడం, ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన చేస్తామని, డూప్లికేషన్ లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఇంకనూ ఎక్కడైనా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంటే ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ముఖ్యంగా 1450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం తెలపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, తహశీల్దారులు, ఎన్నికల విభాగం అధికారి సైదులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పోరాటాల వల్లనే

# ఫార్మా సిటీ రద్దయింది

మొదటిపేజీ తరువాయి...

ఈ విషయంలో అనేక మంది బీజేపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టింది. అయినా ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అనేక ప్రజా ఉద్యమాలు చేసిన బీజేపీ ఫార్మా సిటీని గ్రామీణ ప్రాంతాలలో ఉండకూడదనే నినాదాన్ని గట్టిగా వినిపించడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎలాంటి అనుమతులు రాకుండా అడ్డుకోవడం, భారత ప్రభుత్వం నియమించిన బీసీ కమిషన్‌ను ఢిల్లీ నుండి ఫార్మాసిటీ బాధిత గ్రామమైన తాడిపర్తిలో వేల మంది అభిప్రాయాలు తీసుకొని బీసీ కమిషన్ ద్వారా ఫార్మా సిటీ ఆపాలని సంబంధిత అధికారులకు నోటీసులు ఇప్పించడం వంటి అనేక కార్యక్రమాల ఫలితమే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కారణమని అన్నారు. ఫార్మా సిటీ నిలిపియాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ స్వాగతిస్తుందని నర్సింహారెడ్డి అన్నారు. ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాటం చేసినందుకు అక్రమంగా పెట్టిన కేసులను తక్షణమే ఎత్తి వేయాలని బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ డిమాండ్ చేస్తుంది. ఈ ప్రాంతంలో కాలుష్య రహితంగా, సమస్యలు లేని ప్రాంతంగా, మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని, నగరానికి పశ్చిమాన హైటెక్ సిటీ అభివృద్ధి చెందినట్లుగా ఈ ప్రాంతంలో కూడా ఐటి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి, ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు దొరికేట్లుగా చేయూతనందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఫార్మా సిటీ భూసేకరలో అనేక అక్రమాలు జరిగాయి, నిజమైన భాదితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగలేదు. తక్షణమే ప్రభుత్వం కమిటీ వేసి నిజానిజాలు తేల్చి బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది.

భూమి కోల్పోయిన రైతులకు మరింత పరిహారం ఇవ్వాలని, భూములు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని నర్సింహారెడ్డి అన్నారు.

## కరాచీ బేకరీ గోడౌన్‌లో

# పేలిన సిలిండర్...

మొదటిపేజీ తరువాయి...

ఇందులో సుమారు100 మంది కార్మికులు ఇక్కడ పని చేస్తున్నారు.రోజూలానే ఉదయం ఆహార పదార్థాలను తయారు చేస్తున్న క్రమంలో గ్యాస్ పైప్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగింది.సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.మరోవైపు ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్య,ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించారు. క్షతగాత్రుల్లో ఎక్కువగా ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌కు చెందిన వారున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. పేలుడు ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనలో

# ప్రజలు భాగస్వాములు కావాలి

### – పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



డ్రైనేజీ పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) : స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో భూగర్భ డ్రైనేజీలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎక్కడా డ్రైనేజీలు స్తంభించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీలు స్తంభించిపోవడానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ వ్యర్ధాలు రోడ్లపై వేయడంతో అవి డ్రైనేజీలో చేరడంతో డ్రైనేజీ వ్యవస్థ స్థంభించి పోతున్నాయని, ప్రతి ఒక్కరు వ్యర్ధాలను చెత్తబండిలోనే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, ఏఈ నరేష్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో

# ఉచిత అంబులెన్స్ సేవలు

### ★ నిత్యం సామాన్య, మధ్య తరగతి ప్రజలు అందుబాటులో ఏ.ఎం మెమోరియల్ ట్రస్ట్ సేవలు




వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14)ః నూతనంగా స్థాపించబడిన ఏఎం మెమోరియల్ ట్రస్ట్ మరియు స్వర్గీయ ఎర్రోళ్ల నర్సింలు నమస్తే తెలంగాణ రిపోర్టర్ వారి జ్ఞాపకార్థంతో అంబులెన్స్ సర్వీసు లను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఎమ్ మెమోరియల్ ట్రస్ట్ అంబులెన్స్ లను ప్రభుత్వ మెడికల్ కాలేజీ సూపర్డెంట్ డాక్టర్ రామచంద్రయ్య మరియు డాక్టర్ మృదుల డాక్టర్ టి ఆనంద్ చిన్న పిల్లల వైద్య నిపుణులు మరియు సర్పంన్ పల్లి గ్రామ సర్పంచ్ షకీరా ఫకీర్ ఖాన్ నాతోటి స్నేహితులు బంధుమిత్రులు అందరితో కలిసి ఏ ఎమ్ మెమోరియల్ ట్రస్ట్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లా డుతూ... వికారాబాద్ పట్టణం లో ఈ ట్రస్ట్ ద్వారా బీద ,పేద నిరుపేదలకు వైద్య పరంగా అంబులెన్స్ సేవలు చేస్తామని, ఆనంద్ వల్ల అన్న కిశే నర్సింలు జ్ఞాపకా ర్థం గుర్తుగా అంబులెన్స్ సేవలు చేస్తున్నారన్నారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అతి తక్కువ ఖర్చుతో అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 14): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నీటూరు గేటు సమీపంలో గల విజయ ఇండస్ట్రీలో పత్తి కొనుగోలు ను కొడంగల్ తహసిల్దార్ బీ.విజయ్ కుమార్ రెవిన్యూ సిబ్బందితో కలిసి గురువారం పరిశీలించారు. కేంద్రం లో సిబ్బందితో మాట్లాడుతూ పత్తి క్వింటలుకు ధర, గ్రేడింగ్ తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కట్కమ్ శివకుమార్ గుప్త, సిబ్బంది ఉన్నారు.

# ముప్పు తిప్పల ఆధార్

మొదటి పేజి తరువాయి

దీంతో సమస్య మరింత తీవ్రమైంది. బ్యాంకులు, తపాల కార్యాలయాల్లో కేంద్రాలు కొనసాగుతున్నా ఒక్కో చోట సగటున రోజుకు 50 మందికే సేవలు అందుతుండటంతో నిరీక్షణ తప్పడం లేదు. మీ సేవ కేంద్రాల్లో వెంటనే సేవలు ప్రారంభించడంతో పాటు ప్రతీ గ్రామం, వార్డుల్లో ఆధార్ నమోదు కేంద్రాలను ప్రారంభిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

**★ ఎక్కువగా వేటి కోసమంటే..?**

వివిధ పథకాలకు అర్హత కోసం ఆధార్ వివరాలు తీసుకుంటున్నారు. ఆధార్ నమోదు సమయంలో హడవుడిగా ఏదో ఒకటి రాసేశారు. అలాంటి వారికి నవీకరణ తప్పనిసరి అవుతోంది. కొత్తగా పెళ్లి చేసుకున్న వారి ఆధార్ ఇతర ప్రాంతాల్లో ఉండటంతో మార్పించుకోవాల్సి వస్తోంది. ఆధార్‌లో మొబైల్ నెంబరు నమోదు, మార్పిడి, వేలి ముద్రలు ( వృద్ధులకు వేలి ముద్రలు సరిగి పడకపోవడం), చిరునామా మార్పు (స్థానికంగానే ఉండాలనే నిబంధనలతో), 15 ఏళ్లు దాటిన విద్యార్థులకు వేలి ముద్రల దిద్దుబాటు, చిన్న పిల్లలకు కొత్తగా నమోదు కోసం ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

**★ ఆధార్ కోసం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**★ ఎస్.సోమశేఖర్, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల ప్రచార కార్యదర్శి**



ఆధార్ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొడంగల్ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో నిర్వాహకుడు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరి స్తున్నాడు. ఆధార్ అప్‌డేట్, నమోదు తదితర వాటి కోసం ప్రజలు వెళితే వారి పట్ల అమర్యాదగా మాట్లాడుతూ ఇష్టం ఉంటే చేసుకోవాలని, లేదంటే వేరే దగ్గరికి వెళ్లాలని చెప్పడం సరైంది కాదు. కేంద్రంలో రుసుమును తెలిపే బోర్డును పెట్టాల్సి ఉన్నా... నిబంధనలకు విరుద్ధంగా ఒక్కోక్కరి దగ్గరి నుంచి రూ.200 వరకు తీసుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### ప్రమాణ స్వీకారానికి హాజరైన చైర్‌పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14)ః వికారాబాద్ జిల్లా నుంచి మొదటిసారిగా తమ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్స్ ఛాంబర్ వైస్ చైర్ పర్సన్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. చైర్ పర్సన్‌తో పాటు వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# శ్రీ ఓంకార మిల్క్ పార్లర్ ప్రారంభం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14)ః శ్రీ ఓంకార మిల్క్ పార్లర్‌ను ప్రారంభించడం అభినందనీయమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి. వెంకట్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ ప్రక్కన నేషనల్ టెంట్ హౌస్ ఎదురుగా శ్రీ ఓంకార మిల్క్ పార్లర్‌ను మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి యువత వ్యాపారంలో ముందుకు రావడం అభినందనీయమని ప్రొప్రైటర్ శంకరయ్యను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా వద్ద అన్ని రకములైన శ్రీ చక్ర మిల్క్ ప్రొడక్ట్స్ సరసమైన ధరలకు లభించును అన్నారు. ప్రజలు శ్రీ ఓంకార మిల్క్ పార్లర్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైండ్ల బిచ్చన్న, నర్సింలు, రవీందర్, మాజీ సర్పంచ్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇళ్లకు అన్ని రకాల వసతులు



మొదటి పేజి తరువాయి

దీంతో పాటు ప్రస్తుతం అందచేసే డబుల్ బెడ్రూం లను తప్పకుండా అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం అందచేయాలని కలెక్టర్ గౌతం సమావేశంలో అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు కేటాయింపులకు సంబంధించిన వివరాలను, పంపిణీ ప్రక్రియను అధికారులు జిల్లా కలెక్టర్ గౌతం వివరించారు. అలాగే రాజీవ్ గృహకల్ప ఇళ్ళపై సమీక్ష సమావేశం నిర్వహించి పూర్తి వివరాలను తెలుసుకొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అధికారులు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళపై పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేయాలని... పనులను త్వరితగతిన పూర్తి చేసి ఏమాత్రం పెండింగ్ లేకుండా ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ గౌతమ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ళపై ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి అధికారులు సమగ్ర సమాచారం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు డబుల్ బెడ్రూమ్ విషయాలపై పలు విషయాలను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిపి కంట్లం చెన్నప్ప రాజీనామా

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 14): ఎదులాబాద్‌కు చెందిన ఉమ్మడి మండల టీటీడిపి సీనియర్ నాయకులు కంట్లం చెన్నప్ప ఆ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. గత మూప్పై సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ ఇచ్చిన పదవులను సమర్ధవంతంగా నిర్వర్తించినట్లు గుర్తుచేశారు. తన తండ్రి కంట్లం లింగప్ప సైతం ఇదే పార్టీలో నిజాయితీగా పని చేసి ఇటీవల పరమపదించినట్లు తెలిపారు. తమ కుటుంబం పార్టీకి చేసిన సేవలను గుర్తించకుండా కొత్తగా వచ్చిన నాయకులు తనకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, దాని కారణంగానే పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు చెన్నప్ప ప్రకటించారు.

## ఏయూలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్

### ప్రతిభ కనబర్చిన ఎన్‌సిసి క్యాడెట్లకు బహుమతుల ప్రధానం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 14): మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ (ఐవైఎం–2023) సందర్భంగా యూనివర్సిటీ ఎన్‌సిసి యూనిట్–2023 క్యాడెట్లకు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఉపన్యాసాలు, పోస్టర్ ప్రజెంటేషన్‌లు తదితర కార్యక్రమాలతో పాటు అవగాహన కల్పించగా ప్రతిభ కనబర్చిన ఎన్‌సిసి క్యాడె ట్‌లను డాక్టర్ చెన్నకేశ మల్లేష, ఎన్ఎస్ఎస్ అధికారి బహుమతులను ప్రధానం చేసి అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కలసిన యంనంపేట్ నాయకులు



హరివర్ధన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) :

పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంనంపేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగోని సహదేవ్ గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సగ్గు శ్రీనివాస్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి పోలగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటిని తరలించడం హర్షించదగ్గ విషయం

జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 14): కందుకూరు, యాచారం మండలాలో గత ప్రభుత్వం ఏర్పాటు చేయదలుచుకున్న ఫార్మాసిటిని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో రద్దు చేయాలనడం హర్షించ దగ్గవిషయమని రాష్ట్ర ప్రచారకమిటి కార్యవర్గ సభ్యులు, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మాసిటిని రద్దు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గురువారం కందుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషే చేసి, మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హైద్రాబాద్‌కు చేరువలో పర్యావరణం కలుషితం కాకూడదని, పర్యావరణ రహితమైన మేగా టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందిందడం ఈప్రాతం త్వరిగతగతిన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటి సభ్యులు సరికొండ మల్లేష్, వైస్‌ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండి.అప్జల్‌బేగ్, మండల ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్, నాయకులు సత్యనారాయణ, రాణా ప్రతాప్‌రెడ్డి, సులేమాన్, వెంట్రామ్‌రెడ్డి, నర్సింహచారీ, సరికొండ జగన్, ఎగ్గిడి కృష్ణ, వినోద్ చారీ, వరికుప్పల బాబు, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, బుక్క పాండురంగారెడ్డి, నర్సింహ, సౌడపు వెంకటేష్ గౌడ్, పిరాటి సిద్దేశ్వర్ గౌడ్,బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

★ మీర్కాన్‌పేట్‌లో పార్మాసిటి రద్దుతో హర్షానికేతనాలు వ్యక్తం అయ్యాయి. గురువారం మాజీ సర్పంచ్ దేరంగుల నర్సింహ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఫార్మాసిటి రద్దు చేయాలని గత ప్రభుత్వానికి వేడుకున్న స్పందించలేదని, సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు ఈ ప్రాంత ప్రజలు ఋణపడి ఉంటారని అన్నారు.కార్యక్రమంలో మదన్‌పాల్‌రెడ్డి,వెంకటేష్, జగదీష్ బాబు, మధుసుధన్‌రెడ్డి,కె.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

★ఫార్మాసిటిని తర లించడం హరిషంచదగ్గ విషయమని సీపీఎం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌కు సమీపంలో కలుషితమైన ఫార్మాసిటిని హైద్రాబాద్‌కు దూరంగా పెట్టాలని, దాని స్థానంలో మెగా టౌన్ షిప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం సీఎం ఈ ప్రాంత ప్రజల తరుపును కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సీపీఎం కమిటీ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్, మండల కార్యదర్శి బి.శ్రీనివాస్,ఏ.కుమార్, బి.బాల్‌రాజ్, చంద్, నర్సింహ, ఎం.నర్సింహ, ఆర్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): తెలంగాణ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎంపికైన వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్‌ను గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సామాన్య పేద కుటుంబానికి చెందిన గడ్డం ప్రసాద్ ఎంపిటిసి స్థాయి నుండి అంచెలంచెలుగా శాసనసభాధిపతి స్థాయికి ఎదగడం పేదలందరికి గర్వకారణమన్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన గడ్డం ప్రసాద్‌ను శాసనసభ స్పీకర్‌గా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు.పేద కుటుంబానికి చెందిన తనపై నియోజకవర్గ ప్రజలందరు అపార ప్రేమాభిమానాలు చూపి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు సర్వదా కృతజ్ఞుడనై ఉంటూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తాండాల అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని వీర్లపల్లి పేర్కొన్నారు.

## స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) ః తెలంగాణ రాష్ట్ర 3వ శాసన సభ స్పీకర్‌గా ఎన్నికైన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శుభాకాంక్షలు తెలియ జేశారు. తనతో ఉన్న అనుభావాన్ని, స్నేహాన్ని గుర్తు చేశారు. తాము పవిత్ర స్నేహితులమని, ఒకటే సారి ఎంపీటీసీగా ఎన్నికై ఎంపీపీగా కూడా ఎన్నికయ్యామని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గతంలో వికారాబాద్ ఎమ్మెల్యే టికెట్ కోసం 4సార్లు తాము పోటి పడ్డామని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ తమకు సర్దిచెప్పారని గుర్తు చేశారు. ఒకే బైక్‌పై మేమిద్దరం వెళ్లి నామినేషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యున్నత పదవిలో నా మిత్రుడు ఉండడం చాలా గర్వంగా ఉందని తెలిపారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన రాయికంటి కృష్ణారెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్14 ) : తెలంగాణ రాష్ట్ర మంత్రులను కలిసిన కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఉమ్మెంతాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయికంటి కృష్ణారెడ్డిఉప ముఖ్యమంత్రి మళ్ళు భట్టి విక్రమార్క ఇరిగేషన్ అండ్ సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఐటి శాఖమంత్రి శ్రీదర్‌బాబు, రవాణ శాఖమంత్రి పొన్నమ్ ప్రభాకర్, మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా రాయికంటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు హామీలను విజయవంతంగా అమలు చేసి మంచి సుపరిచితమైన పరిపాలన అందిస్తారని దీమా వ్యక్తం చేశారు.

## సుహాసినిని తెలంగాణ టిడిపి అధ్యక్షురాలిగా నియమించాలి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పరమేష్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 14 : తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నందమూరి సుహాసిని నియమించాలని ఆమె ఆ పదవికి అన్ని రకాలుగా అర్హురాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పరమేష్ అన్నారు. గురువారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఆమె స్వగృాఎహంలో సుహాసినిని వ ుర్యాద వూర్వక ంగా కలిసినట్లు తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కి లక్షలాదిమంది కార్యకర్తలు అభిమానులు ఉన్నారని ప్రస్తుత తరుణంలో పార్టీ బలోపేతం కోసం నందమూరి వంశానికి చెందిన ఆమెకు ఉన్నత స్థాయి పార్టీలో పదవి ఇస్తే తెలంగాణలో టిడిపి మరింత బలోపేతం అవుతుందన్నారు. నందమూరి వంశంపై పార్టీ కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే సుహాసిని కి మద్దతుగా తామంతా పార్టీ బలోపేతానికి కృాఎషి చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు మెరుగైన స్థానంలో గెలుపొందుతారన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కార్యకర్తల అభీష్టం మేరకు ఆమెను అధ్యక్షురాలిగా నియమించాలని పరమేష్ విజ్ఞప్తి చేశారు.

## ఫార్మాసిటీ రద్దు ప్రకటన హర్షణీయం

-శాసనసభ ఎన్నికల్లో ఫార్మా రైతులకు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకునమ్

-ఎమ్మెల్యే సహకారంతో పల్లెలు.. సమగ్ర అభివృద్ధి -మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 14)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఫార్మసిటిని రద్దు చేయడం హర్షణీయం అని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రజా సంక్షేమం కోరుతూ రైతుల పక్షాన నిలబడి కాలుష్య రహిత కంపెనీలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం రైతులను. ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోకుండా వేలాది ఎకరాలను దౌర్జన్యంగా అక్రమంగా భూములను ఉంచుకోవడం చాలా దుర్మార్గమని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహింపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫార్మసిటిని రద్దు చేస్తామని రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డకి కృాఎతజ్ఞతలు తెలిపారు. వేలాది మంది యువకులకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడే ప్రభుత్వమని ఆయన కొనియాడారు. రాబోయే భవిష్యత్తులో ఎమ్మెల్యే సహకారంతో సమగ్ర అభివృాఎద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 14 :

ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి గ్రామ పంచాయతీలో గౌని ముత్యాలు గౌడ్ మృాఎతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి దోనాదుల కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ ఎందుబాటులో ఉండి సేవలు చేస్తా...

**● తాండూరు ప్రాంతం అభివృద్దే తమ లక్ష్యం ● కొన్నేళ్ల నుండి తాండూరు ప్రాంతంకు, నాకు మంచి సంబంధాలు ఉన్నాయి ● మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడి**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి.

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 14): తాండూరు ప్రాంతం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని,తాండూరు ప్రాంతం అభివృద్దే తమ ద్యేయం అని మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని తమ నివాసంలో గురువారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి దిగి 1994 నుండి ఇప్పటి వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యే గా,రెండు సార్లు ఎమ్మెల్సీ గా,రెండు సార్లు మంత్రి హోదాలో పనిచేశానని,ఈ ప్రాంతం ప్రజలు తనను ఎంతగానో ఆదరించారని వారి మంచితనాన్ని తాను ఎప్పటికి మరిచిపోనని, అందుకు గాను ఈ ప్రాంతం ప్రజలతో ఉన్న అనుబంధం తో మునుముందు కూడా అందరికి అందుబాటులో ఉంటూ తాండూరు అబివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు నడుచుకుంటానని ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున టిక్కెట్టు ఇవ్వలాని కోరడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మునుముందు జరిగే ఎంపీ ఎన్నికల తోపాటు స్థానిక సంస్థల ఎన్నికలైన జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా లోకల్ బాడీస్ ఎన్నికల్లో విజయం సాధించడం జరిగిందని అన్నారు.ఇప్పటి నుంచి తాండూరు ప్రజలకు అధిక సమయం కేటాయిస్తానని ఆయన తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కోట్లాది రూపాయల నిధులు తెచ్చానని, ఆ నిధుల తోనే ఇంకా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తాండూరులో బలంగానే ఉన్నదని కొందరి మూలంగా ఈ మద్యనే చెడు పేరు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17న నిర్వహించే అయ్యప్ప పూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అందరూ తరలి రావాలని ఆయన కోరారు.ప్రతి ఏటా మాదిరిగా ఈ సారి కూడా పూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు రాము, శోభారాణి,నేతలు:గోటిక శ్రీనివాస్ రెడ్డి,గడ్డల రవీందర్, రొంపల్లి సంతోష్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగులకు ఆటల పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**★ జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు నిర్వహించబోయే ఆటల పోటీలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగుల అసోసియేషన్ మెంబర్స్‌తో స్థానిక జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శుక్రవారం మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులు వయసు 10-16 సంవత్సరం వారికి జూనియర్స్ విభాగంలో 17-35 సంవత్సరం సీనియర్ విభాగంలో షార్ట్ పుట్, రన్నింగ్, క్యారమ్స్ చెస్ మరియు జావలిన్ త్రో మొదలైన ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడా మహోత్సవ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. వికలాంగుల అసోసియేషన్ మీటింగ్ లో దివ్యాంగుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని వాటిని అమలుపరిచే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు సమయపాలన పాటించి ఉదయం 9 గంటల లోపు వికారాబాద్‌లోని స్థానిక బ్యాక్ గ్రౌండ్ కు వచ్చి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి నరసింహులు, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు దశరథ్, ఉపాధ్యక్షు డు మురహరి, భారతీయ దివ్యాంగుల పోరాటాకుల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి నరసింహులు, జిల్లా అధ్యక్షుడు పి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**★ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14): పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యావంతు డుగా, డాక్టరేట్ గా, విద్యాసంస్థల చైర్మన్, వైద్యుడు గా పేరున్న పరిగి నియోజకవర్గం శాసనసభ సభ్యుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి, పరిగి నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల్ జోన్ నుంచి చార్మినార్ జోన్ లో విలీనం చేయుటకు పట్టువదలని విక్రమార్కుడిగా పోరాటం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి కచ్చితంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడుగా జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు విజయం సాధించడంలో కృషి చేశారని అన్నారు.

# బాలికల రక్షణ అందరి బాధ్యత

**★ మహిళ కో– ఆర్డినేటర్ ప్రియాంక**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14): బాలికల రక్షణ, బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో– ఆర్డినేటర్ ప్రియాంక అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాల బొల్లారంలో 'భేటి పడవో ... భేటి బచావో ' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బేటీ బచావో – బేటీ పడావో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఆడపిల్లల హక్కులు, చట్టాలు, బాధ్యతలు, పరిశుభ్రత, రక్తహీనత, నివారణపై పోస్టర్లతో ప్రత్యేక కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ... ఆడపిల్లలు లేకుండా సమాజం లేదని, ఆడపిల్లల పట్ల చిన్నతనం నుంచే ప్రేమ, ఆప్యాయత చూపి చదువుల్లో రాణించేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.. బాలికలకు తమ హక్కుల గురించి తెలుసుకోమన్నారు. పిల్లలు మంచి పోషకా హారం తీసుకొని భవిష్యత్ లో పిల్లలు గొప్పగా ఎదగాలన్నారు. అమ్మాయిలను కూడ అబ్బాయిలతో సమానంగా చూడాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కో– ఆర్డినేటర్ ప్రియాంక, జెండర్ స్పెషల్ లిస్ట్ వాసవి, సవిత ఫైనాన్సియల్ లీటరసీ శ్రావణి అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైనాషల్ లీట్రేసీ శ్రావణి సుకన్య సమృద్ధి యోజన, ప్రభుత్వా స్కీమ్స్, బాలికలకు మెన్స్ టవల్ హైజినీ గురించి వివరించారు. మరియు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, పొక్సో చట్టం, చైల్డ్ లైన్, హెల్ప్ లైన్ నంబర్ 100,181, 1098,14567పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత బృంద సభ్యులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన

**★ ఎస్ఐ సుష్మిత**



పూడూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): భరోసా కేంద్రం వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మన్నెగూడ, పూడూరు మండలంలో భరోసా సేవలు మరియు యుక్త వయసు ఆకర్షణ గురించి, జీవన నైపుణ్యాలు మరియు సమయపాలన అంశాలపై కథల రూపంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, యస్.ఐలు సుష్మిత, భరోసా సిబ్బంది పవిత్ర, స్వప్న,వరలక్ష్మీ బాలబాలికలు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**తాండూరు ముద్దు బిడ్డకు అరుదైన గౌరవం దక్కిందని హర్షం వ్యక్తం చేసిన నేతలు**



పెద్దెముల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14):
అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నికైన తాండూరు ముద్దుబిడ్డ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్యేముల్ జెడ్పీటీసీధారాసింగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ శాసన సభా పతిగా ఏక గ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని,అసెంబ్లీ సమావేశం వద్ద మర్యా దపూర్వకంగా కలిసి, శాలువా,పూల మాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీరు గుప్తా తదితులున్నారు.

# సి.ఎం స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలునేతలు





మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్14)ఊతన సి.ఎం రేవంత్‌రెడ్డి,అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులైనా గడ్డం ప్రసాద్‌కుమార్‌కు,ఎంఎల్సీ యాదవరెడ్డి,జిల్లా గ్రంథాలయా మాజీ చైర్మన్,కొండల్‌రెడ్డి,నాయకులు ఎం.క్రిష్ణారెడ్డి,ఖలీమొద్దీన్, రాములు యాదవ్,న్యావాది, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ మెనిపెస్టోను పకడ్బందీగా అము సి.ఎం రేవంత్‌రెడ్డి అములు చేసి బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికొరకు పాటు పడుతామని వారు పేర్కోన్నారు.



సి.ఎం, స్పీకర్‌ను కలిసిన నాయకులు

# రైతుల పోరాట ఫలితమే.. ఫార్మసిటీ రద్దు



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.. అభినందనలు
- ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రైతులతో విజయోత్సవ ర్యాలీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం
- ఫార్మాసిటీ ఐక్య పోరాట వేదిక అధ్యక్షుడు శ్రీకాంత్.
- సర్పంచులు. బందే రాజశేఖర్ రెడ్డి. దూసరి రమేష్

యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 14)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ రద్దు చేయడం వేలాది మంది రైతులు. ప్రజలు అభినందనలు తెలిపారు. గురువారం ఫార్మసిటీ రైతుల ఐక్యవేదిక అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫార్మా రైతులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బాబ్ జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణలో 19.330 ఎకరాలు భూములు అడిగినప్పుడు ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. బలవంతంగా వేలాది మంది పోలీసులను పెట్టి ప్రజలను అడ్డుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని. మరియు రెవిన్యూ అధికారులను అడ్డం పెట్టుకొని రైతుల దగ్గర భూములు గుంజుకొని ఫార్మా పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నట్టు తెలిపారు. కానీ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫార్మాసిటీ రద్దు చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం యాచారం మండలం రైతులు ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ప్రజల వద్దకు పాలన అని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ప్రజలందరూ ఆదరిస్తున్నారు. ఫార్మాను రద్దు చేసి. టౌన్ షిప్ ఏర్పాటు చేయడం.. మహేశ్వరం కల్వకుర్తి . ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వేలాది మంది యువకులకు ఉద్యోగాలు వస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం లేని ప్రాంత మండలాలుగా చేయడం వల్ల మంచి జరిగిందని అన్నారు. రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కునరసింహ. ఫార్మసిటి నిర్వహణ అధ్యక్షురాలు సరస్వతి. ముచ్చర్ల సంపత్. తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మ సిటి పేరుతో దోచుకున్న సోమ్మును కక్కిస్తాం

**-ఫార్మాసిటీ తరలింపు నిర్ణయం హర్షించదగ్గ పరిణామం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫార్మా రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు..ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

తుర్కయంజాల్.మేజర్ న్యూస్ (డిసెంబర్14):ఎన్నికలల్లో ఇచ్చిన హామిలో భాగంగా ఫార్మా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఫార్మా సిటి నిరద్దు చేసి మంచి టౌన్ షిప్ ఏర్పాటు చేయబోతున్నాంమనిఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కట్టుబడి పని చేస్తున్నారని పేర్కోన్నారు.

2017 అక్టోబరు లో కేంద్రం, రాష్ట్రం కలిసి ముచ్చర్ల ఫార్మా సిటీ పేరుతో 20 వేల ఎకరాల భూమి సేకరణ కోసం పని చేసింది.ప్రజాభిప్రాయ సేకరణలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 19 వేల 330 ఎకరాల భూమి కావాలని అడిగినప్పుడు ప్రజలు వ్యతిరేకం చేస్తే ..ప్రభుత్వం వేల మంది పోలీసులు పెట్టి ప్రజలను అడ్డుకోని ఫార్మాసిటీ పేరుతో అప్పటి ఎమ్మెల్యే బ్రోకర్ దందా చేసి ప్రజలన్ను వేల కోట్లు దోచుకున్నాడని తిన్నది అంతా కక్కిస్తాంఅన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇచ్చిన భూములను కూడా ప్రభుత్వం లాక్కుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ రద్దు చేసి అక్కడ నుంచి తరలిస్తామని చేప్పడం హర్షించదగ్గ విషయమన్నారు.ఫార్మా రైతులు..పట్నం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు సంబరాలు జరుపుకుంటున్నారని తెలియజేశారు.ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజక వర్గాల ప్రజలు చాలా సంతోషం గా ఉన్నారని పేర్కోన్నారు.రేవంత్ రెడ్డి సీఎం గా బులెట్ స్పీడ్ తో పని చేస్తున్నారు.6 ఏళ్లుగా ప్రజలు చేస్తున్న పోరాటాలు నేడు ఫలించాయన్నారు.



## మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి అభినందనలు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 14); దావుత్ ఖానా గూడ భూ బాధితులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలుగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దావుత్ ఖాన్ గూడ సర్వేనెంబర్ 2 భూ బాధితుల చిత్రం వంశీకులు నియోజకవర్గ శాసన సభ్యురాలుగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అదేవిధంగా ఈ సర్వేనెంబర్ 2లో ఖాళీగా ఉన్న భూమిని బాధితులకు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దీనికి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందిస్తూ మీకు న్యాయం చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, కర్రే రమేష్, దొడ్ల బిక్షపమ్మ, పుట్టగాళ్ల ఆండాలు, రోడ్డ అంజమ్మ, కర్రే పోచమ్మ, పుట్ట గాళ్ల ఎల్లమ్మ, దేవయ్య, కర్రే ముత్యాలు, రోడ్డ యాదయ్య, రెడ్డ సుధాకర్, పుట్టగాళ్ళ శ్రీనివాస్, కర్రే మహేందర్, పుట్టగాళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైలో స్వాములు జాగ్రత్త పడాలి : ఉప్పర్‌పల్లి కిట్టు గురుస్వామి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : శబరిమల యాత్రకు వెళ్లి అయ్యప్ప స్వాములు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని ఉప్పర్‌పల్లి కిట్టు గురుస్వామి సూచించారు. గత రెండు మూడు రోజులుగా శబరిమలైలో జరుగుతున్న సంఘటనపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముందుగా శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములు అన్‌లైన్‌లో స్లాట్‌బుక్ చేసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడికి వెళ్లే అయ్యప్పలు తమ బ్యాగులలో తినుభండారాలను, మంచినీటి బాటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రద్దీగా ఉన్నప్పుడు తొందరపడకుండా ఆలస్యమైనా సరే గుంపులో దూరకుండా ప్రశాంతంగా వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా స్వాములు మణికంఠలను వెంబడి తీసుకు వెళ్లేటప్పుడు వారిపై చాలా శ్రద్ధ తీసుకోవాలని క్యూ లైన్‌లలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారిని గాలి ఆడే విధంగా వెసులుబాటు చేసుకోవాలని అన్నారు. ఈ నెల రోజులు సివిల్ స్వాములు శబరిమలై వెళ్లకపోతేనే మంచిదని తెలిపారు. సివిల్‌స్వాములు వెళ్లకపోతే అయ్యప్పలకు కొద్దిగా వెసులు బాటు కలుతుందని అన్నారు.

## స్నేహితుని కుటుంబానికి రూ. 36వేల ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 14 : ఆమనగల్లు పట్టణానికి చెందిన రవి కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు. ఆమనగల్లులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1998-1999 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన చిన్ననాటి స్నేహితులు (పూర్వపు విద్యార్థులు) తమ బాల్య మిత్రుడైన రవికి ఇద్దరు ఆడపిల్లలు అందులో ఒకరు చెవిటి మరొకరు మూగ వారు వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో చిన్ననాటి మిత్రులు చేయి చేయి కలిపారు. వారిద్దరి చికిత్స ఖర్చులకై రూ. 36800/-లు పోగుచేసి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షరీఫ్, కోటి, నగేష్, సురేష్, సత్యంసింగ్ తదితరులు ఉన్నారు.

## గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14) : గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కాలనీ ఫేస్ 2లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై సీపీఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వే నెం.75లో గత పది నెలలుగా గుడిసెలు వేసుకుని పట్టాల కోసం పోరాటం చేస్తున్న గుడిసెవాసులకు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలు, నీళ్లు, కరెంట్, మొబైల్ టాయిలెట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 26వ తేదిన మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉంటాయన్నారు. ఈ వేడుకలకు గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు, రైతులు, కర్షకులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ. మాక్బుల్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, జిల్లా నాయకురాలు అమృత, విజయమ్మ, అనసూయ, అంజిరెడ్డి,మల్లారెడ్డి, ఆనంద్, యాదగిరి, శ్రీకాంత్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన జడ్‌పిటిసి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వం ద్వారా మంజూరైన 38వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గురువారం సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, ఉపసర్పంచ్ శారదపాండు, స్థానిక నాయకులతో కలిసి కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేష్, పాండు, కిషన్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుందరకాండ పారాయణం చేయడం మహా అద్భుతం

▶▶ కొత్తూర్ శ్రీరామ్‌నగర్ కాలనీ హనుమాన్ ఆలయంలో ఘనంగా సీతారామ కళ్యాణం ▶▶ కళ్యాణానికి హాజరై పూజలు నిర్వహించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొత్తూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14): సీతారాముల కళ్యాణోత్సవ సుందరకాండ పారాయణం చేయడం మహా అద్భుతమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. హిందూ ధర్మంలో అనేకమైన సంస్కృతి, సంప్రదాయాలలో పూజ కార్యక్రమాలు ఉంటాయని, సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కొత్తూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో గురువారం రాజేంద్రప్రసాద్, సురేంద్రప్రసాద్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో 100 పారాయణాలు, 101 గురువారాలు సుందరకాండ పారాయణలు పూర్తి కావడంతో సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం కొత్తూరు మార్వాడి సుందరకాండ భక్తమండలి సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయంలో యజ్ఞ హోమాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల దైవానుగ్రహం సిద్ధిస్తుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్, నాయకులు వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, కోస్గి శ్రీనివాస్, జె.వేణుగోపాల్ గౌడ్, నవీన్‌చారి, జె.జగన్,, చిలకమర్రి నర్సింహ్మా, వి. శ్రీనివాస్, చందు, అరవింద్, నిర్మల్, బాబూలాల్, జగదీష్, భవాని శంకర్, అశోక్, బన్వర్ లాల్, మురళీధర్, చెన్నారం హరిలాల్, బంటి మనోజ్, భక్త మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా అభివృద్ధి బాధ్యత ప్రజాప్రతినిధులదే..

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఘన సన్మానం

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 14):రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ప్రకాష్ గౌడ్ నాలుగవ సారి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ గణేష్ నగర్ బీఆర్‌ఎస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. గణేష్ నగర్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజమాల వేశారు. ఆయనకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నికల్లో తన విజయానికి దోహదపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా తన గెలుపునకు స్వచ్ఛందగా కృషి చేసినట్టు తెలిపారు. శక్తిమేర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూరెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్దామన్నారు. ప్రభుత్వాలు మారినా అభివృద్ధి పనులు చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైనే ఉంటుందని చెప్పారు. ప్రజా అవసరాలు, భవిష్యత్ డిమాండ్లను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పనులు చేద్దామన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో అర్థం లక్ష్మయ్య గుప్తా, సంతోష్ గౌడ్, ఘట్టయ్య, వివేకానంద, నర్సింగ్ గౌడ్, సిరంగి బుచ్చయ్య గుప్తా, మామిడి శెట్టి శ్రీనివాస్ గుప్తా, భద్రయ్య, శేఖర్ గుప్తా, ఏసు, రవి లు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులకు ఆటలు కూడా ఎంతో అవసరం.....



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14)ః విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని రామక్రిష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని వెరిట్రా ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ మెనేజర్లు గోపినాథ్ ఆచంట, బాలాజీ రెడ్డి ఆద్వర్యంలో 32 ప్యాన్లు, 1 డెల్ ల్యాటాప్, 5 క్రికెట్ బ్యాట్‌లు, బాల్ బాక్స్, షటిల్ బ్యాట్‌లు 5 సెట్లు, 25 స్కిప్పింగ్ రోప్‌లు, కాక్ బాక్స్‌లు, 5 టెన్నికోయిట్ రింగ్‌లు, 5 పుట్ బాల్‌లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచ్ ఫర్ ఇండియా మెడమ్ అనురాధ, స్కూల్ ఉపాధ్యాయులు మాంగ్యానాయక్, సిబ్బంది శ్రీదేవి, అనురాధ, శ్వేత, రాఘవేందర, కె. విజయ్‌కుమార్, గంగగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుచేస్తూ ఇచ్చిన మాట నిలుపుకుంటుంది: టీపీసీసీ సభ్యులు కాకుమాన్ సునీల్



తుర్కయంజల్ (డిసెంబర్ 14) :కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుచేస్తు ఇచ్చిన మాట నిలుపు కుంటిందని కౌన్సిలర్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీసభ్యులు కాకుమాన్ సునీల్ అన్నారు. గురువారం సూర్య తో మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైనమహాలక్ష్మి పథకంలోభాగంగా ఆడ పడుచులకు,మహిళలకోసం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. త్వరలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా వైద్య సహాయం కింద రూ10 లక్షలు విలువ చేసే ఆరోగ్యశ్రీ కార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరువతో ప్రభూత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద యాసంగి పటసాగు కోసం ఎకరాకు 5 లక్షల చొప్పున రైతుల ఖాతాల్లో జమచేయాలని ఆదేశాలు జారిచేయడం జరిగిందని ఇది రైతులకు శుభపరిణామమని పేర్కోన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, ధరణి పోర్టల్ కారణంగా పంట భూములు కోల్పోయిన రైతన్నల కుటుంభాలు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో అరాచక పాలన నుండి విముక్తి ముందారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని, ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కోటిగా నెరవేరుస్తుందని సునీల్ పేర్కొన్నారు.

## టి.రాజా సింగ్, పాల్వాయి హరీష్ కుమార్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సన్మానం

### బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 14);భారతీయ జనతా పార్టీ గోషామహల్ శాసనసభ్యులు, రాజాసింగ్, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ కుమార్ నూతన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ నీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి గురువారం శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు రాజా సింగ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజల సమస్యలు బిజెపి శ్రేణులను ప్రాణంతో సమానంగా చూసుకుంటామని, కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ అని మూడోసారి హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. భవిష్యత్తు తెలంగాణ భారతీయ జనతా పార్టీలే అని అన్నారు.

## వరంగల్లోని మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్లో నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ 10వ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని పిల్లలలో టైప్ 1 మధుమేహం (టి 1 డి) నిర్వహణలో తన నిబద్ధతకు మరో కలికి తురాయిని జోడించింది నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (నెఫ్). ఇది నోవో నార్డిస్క్ ఇండియా స్థాపించిన ప్రభుత్వేతర సంస్థ. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో ఇది మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్లో 10వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత భాగ స్వామ్యంతో ప్రతిష్టాత్మకమైన వైద్య కళాశాలల నుండి పనిచేసే సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా టి1డి తో నివ సించే వ్యక్తుల కోసం నెఫ్ సుస్థిరమైన సంరక్షణకు మద్దతునిస్తోంది. ఈ నేపథ్యంలో, నెఫ్ క్రమక్రమంగా ప్రత్యేకమైన సీఓఈలను భారతదేశవ్యాప్తంగా అభివృాఎద్ధి చేసింది. సామర్థ్యాన్ని పెంపొందించే తక్షణ అవసరాన్ని తీరుస్తుంది. ఇది సంప్రదింపుల కోసం ప్రత్యేక డైటీషియన్, రెగ్యు లర్ హెల్త్ చెకప్ల కోసం డాక్టర్లు, డయాబెటిస్ మానిటరింగ్, లేబొరేటరీ పరీక్షలు మరియు మొత్తం టి1డి కేర్ ఎకో సిస్టమ్ను బలోపేతం చేసే ప్రయత్నాలతో సహా అనేక సేవల ద్వారా సంపూర్ణ సంరక్షణను అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటును ప్రశంసిస్తూ, నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ విక్రాంత్ శ్రోత్రియ మాట్లాడుతూ వరంగల్లో మా 10వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో సుమారు 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారు మరియు మరో 136 మిలియన్ల మంది ప్రజలు ప్రీ-డయాబెటిస్ దశలో ఉన్నారు. దేశంలో మధుమేహం యొక్క మెరుగైన నిర్వహణ కోసం మేం ప్రభుత్వ సంస్థలు, ఆరోగ్య అధికారులు, విధాన రూపకర్తలతో సహకారాన్ని చురుకుగా ప్రోత్సహిస్తున్నాం.

# ప్రతీ ఒక్కరూ నర్సరీ లైసెన్సు తీసుకోవాలి

**ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి**



నర్సరీ నిర్వహకులతో మాట్లాడుతున్న అధికారి చక్రపాణి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14)ః ప్రతీ ఒక్కరూ నర్సరీ లైసెన్సు తీసుకుని మొక్కల కొనుగోళ్ళు, అమ్మకాలు చేపట్టాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి సూచించారు. లైసెన్సులు లేని నర్సరీలకు సంబంధించి నోటీసులు కూడా రైతులకు జారీ చేస్తున్నామన్నారు. 12 ఏళ్ళ క్రితమే ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని రైతులు ఇప్పటికీ లైసెన్సులు తీసుకోకపోవడం సరికాదన్నారు. ఈ చట్టాన్ని అమలుచేయడానికి కారణం నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేయడం, అధిక దిగుబడులిచ్చే వంగడాలను అందుబాటులోకి తేవడం, మొక్కల ఉత్పత్తిలో వేరు, అంటుకొమ్మ రికార్డులను నిర్వహించడం, చీడలు, తెగుళ్ళు లేని నాణ్యత కల్గిన ఆరోగ్యకరమైన మొక్కలు ఉత్పత్తి చేయడం నర్సరీలో ఉత్పత్తి చేసే మొక్కల విక్రయాలు పారదర్శకంగా ఉండడం, ఇతర రాష్ట్రాలనుండి మొక్కల దిగుమతులు, ఎగుమతులు చేసుకోవడం, తగిన నియంత్రణ చేయడం వంటివి దోహదపడతా యన్నారు. లైసెన్స్ పొందటానికి దరఖాస్తు కు కావలిసిన పత్రాలురైతు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ బుక్ జెరాక్స్, పాస్పోర్టు సైజు ఫొటో, మట్టి, నీటి పరీక్షల రిపోర్టులు, తల్లిమొక్కల వివరాలు, లైసెన్స్ చెల్లించిన చలానా, రిజిస్ట్రర్ సర్వేయర్చే నర్సరీ నమూనా (బ్లూప్రింట్) ఉంటే సరిపోతుందన్నారు. ఎవరైనా ఈ రిజిస్ట్రేషన్లు చేయించుకోకపోతే నర్సరీ చట్టం 2010 ద్వారా నర్సరీ కార్యకలాపాలకు విఘాతం కలుగుతుందని ఆయన తెలిపారు.

**నర్సరీ యజమానులు పాటించాల్సిన 5 నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

నారు పెంచే నర్సరీ చుట్టూ ఇన్సెక్ట్ నెట్ ఉండాలి.ఇన్సెక్ట్ నెట్కు ఎటువంటి చిల్లులు లేకుండా చూసుకోవాలి. డబుల్ డోర్కు ఎక్కడా సందులు

షేర్నెట్కు 3 అడుగుల విస్తీర్ణం వరకు కలుపు, చెట్లు ఉండకూడదు. నర్సరీకి సంబంధించిన ఏడు రిజిస్టర్లలో పూర్తి వివరాలు నమోదు చేయాలి

నర్సరీ లైసెన్స్ నెంబర్ ప్రింట్ అయిన బిల్లులు మాత్రమే నారు **కొనుగోలుదారులకు ఇవ్వాలి**

నర్సరీ లోపల పసుపు రంగు జిగురు అట్టలు పెట్టాలి. నర్సరీ లోపల వైరస్ నిర్మూలనకు చుట్టూరా ట్రాప్ -క్రాప్ (బంతి మొక్కలు) వేయాలి.

రశీదులు తీసుకోవాలి

**నర్సరీలో తనిఖీలు నిర్వహిస్తున్న ఉద్యానవన శాఖాధికారులు**

ఉద్యాన శాఖ లైసెన్స్‌లు లేని నర్సరీలపై చర్యలు తీసుకుంటామని ఆశాఖ జిల్లా అధికారి డి.చక్రపాణి అన్నారు. గురువారం మండలంలోని నర్సరీలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీల నిర్వాహకులు కచ్చితంగా ఉద్యాన శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని సూచించారు. పలు నర్సరీలకు చెం దిన రికార్డులను పరిశీలించారు. మండలంలో నర్సరీలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ లైసెన్సులు పొందాలని, లీజు పత్రాలు, నర్సరీలో ఉన్న స్టాక్ వివరాలు, ఆధార్‌కార్డు, యజమాని ఫొటోతో రూ.1000 చలానా చెల్లించాలన్నారు. మట్టి నమూనా రిపోర్టుతో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నెలాఖరులోగా లైసెన్స్‌లు పొందాలన్నారు. అనుమతులు లేనివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నూతన ఓటర్లు దరఖాస్తులు చేసుకోవడానికి

# అర్హులైన వారు ముందుకు రావాలి

★ ఎన్నికల నమోదు అధికారి శ్రీనివాస్ రావు వెల్లడి



కొత్త ఓటర్ల నమోదు కోసం చేర్పిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 14)ః అర్హులైన నూతన ఓటర్లు దరఖాస్తులు చేసుకోవడానికి సమయం ఉన్నదని,అందుకు గాను ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తాండూరు నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి ఎం.శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం లో గురువారం నాడు నూతన ఓటర్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారు ఓటరు కై దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 01/01/2024 నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండబోయే యువతి, యువకులు అందరూ నూతన ఓటుకై పారం 6 లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక భుత్ లెవల్ అధికారి,లేక ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా లేదా మీసేవ యందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల జనవరి 5వ తేది వరకు ఈ అవకాశం ఉన్నదని ఆర్డీఓ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, వివిధ శాఖల అధికారులు కొత్త ఓటర్ల నమోదు కై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఓటర్ల నమోదు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.అలాగే ఓటర్ కార్డ్ లో మారుపుల చేరుపుల కోసం పారం 8,డబల్ ఓటర్లు, మరియు శాశ్వత వలస ఓటర్ల తొలగింపు కై పారం 7 లో దరఖాస్తులు చేసుకోవాలని ఆర్డీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ పార్టీల నేతలు, ఎన్నికల నమోదు అధికారులు, తహశీల్దార్ లు: తారాసింగ్, మునిరుద్దీన్, వెంకట స్వామి, డిప్యూటీ తహశీల్దార్ విజయేందర్, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 17న పెన్షనర్స్ డే వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేదీన పెన్షనర్స్ డేను నిర్వహిస్తున్నట్లు కిస్మత్‌పూర్ శాఖ ప్రతినిధులు తెలిపారు. ఉదయం కిస్మత్‌పూర్‌లోని పూర్ణ గార్డెన్‌లో ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేస్తు న్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమా నికి రాజేంద్రన గర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకా ష్‌గౌడ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో పాటు పార్టీలకు చెందిన కార్పొరేటర్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలను సైతం ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరించిన ఆర్కపల్లి ఉపసర్పంచ్



ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరిస్తున్న ఆర్కపల్లి ఉపసర్పంచ్, గ్రామస్థులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు మాడ్గుల మండలం ఆర్కపల్లి ఉప సర్పంచ్ యాచారపు బిక్కుగౌడ్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కసిరెడ్డి నివాసంలో ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఉపసర్పంచ్ వివరించారు. ఎమ్మెల్యేను సత్కరించిన వారిలో తనతో పాటు గ్రామస్థులు యాచారపు బద్రిగౌడ్, పందుల పరశురాం, తోలు జంగయ్య, గ్యార మహేందర్, జంపుల చిన్న జంగయ్య, జంపుల సందీప్, ఏర్పుల శేఖర్, యాచారపు వెంకటేష్‌గౌడ్, జంపుల రాజు, జంపుల సాయి, బుషిపాక శివ తదితరులు ఉన్నట్లు బిక్కుగౌడ్ తెలిపారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి

# హుండీ రూ.6.75 లక్షల ఆదాయం



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 14)ః శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం నెల రోజులకు గాను హుండీ రూ.6,75,119/- ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ నరేందర్, ఆలయ ధర్మకర్త పద్మనాభం తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు ,భక్తుల సమక్షంలో జరుపుట జరిగిందన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

★ భారిగా తరలివచ్చిన అయ్యప్ప మాలధారణ భక్తులు



అయ్యప్ప పడిపూజలో జర్నలిస్టు మధుసూధన్‌గౌడ్ కుటుంబీకులు, భక్తులు

కొత్తూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 14): కొత్తూరు మున్సిపాలిటీలో గురువారం జర్నలిస్టు మధుసూధన్‌గౌడ్ సోదరుడు వంశీగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు, గురు స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా అయ్యప్ప నామస్మరణ తో కొత్తూర్ మున్సిపాలిటి మారుమ్రోగింది. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన అయ్యప్ప పడిపూజ అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మాలధారణ చేసిన అయ్యప్పభక్తులు నిష్ట నియమాలతో 41 రోజుల పాటు దీక్ష చేస్తారన్నారు.అయ్యప్పమాలధారణ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎర్రవెల్లి నాగరాజు చారి, నవీన్ చారి, గురు స్వాములు శర్మ, దాసరి నర్సింహ్మా, దాసరి శ్రీను, చెన్నారెడ్డి, లక్ష్మారెడ్డి, సురేష్ గౌడ్, నరేష్‌గౌడ్, రాఘువేందర్, లడ్డు, శ్రీకాంత్, శ్రీవాస్తవ, అయ్యప్ప మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం : గోకరి సురేష్‌గౌడ్



పనులను పరిశీలిస్తున్న గోకరి సురేష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) : ప్రజలకు మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా పని చేస్తున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన 18 వ వార్డు పరిధిలోని పాడైపోయిన రోడ్లను తన సొంత నిధులతో మట్టిని పోయించి చదును చేయించారు. ఈ సందర్భంగా సురేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో తాను ఎప్పుడూ ముందుంటారని వెల్లడించారు.